# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
29-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 97

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మేం సిద్ధం.. మీరు సిద్ధమా?

- ప్రజలకు ఎవరేం చేశారో తేల్చుకుందాం
- బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిద్దాం
- మా పాలన, బీఆర్ఎస్ పాలన,దేశంలో బీజేపీ పాలనపై చర్చిద్దాం
- మేం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం
- ప్రజలు తమకు అండగా నిలవాలన్న సీఎం

**రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, దేశంలో 12 ఏళ్ల బీజేపీ పాలన, మేనిఫెస్టోలపై చర్చించేందుకు తాము సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమం, ఆత్మ బలిదానాలపై కూడా చర్చిద్దామని, ప్రజలకు ఎవరేం చేశారో తేల్చుకుందామని అన్నారు.**

'మీరు స్పీకర్‌కు లేఖ రాయండి.. అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహిద్దాం. ఎన్ని రోజులైనా చర్చిద్దాం.. ఇందుకు మీరు సిద్ధమా..' అని సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో నిర్మించనున్న హ్యామ్ రోడ్లకు నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అక్కడి వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన హ్యామ్ రోడ్ల పైలాన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

మిగతా 3లో

# దేశం.. ఆర్థిక సంక్షోభం!



## ఎల్ నినోతో పరిస్థితులు తలకిందులు

### దేశంలో తక్కువ వర్షపాతం

### దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** దేశంలో ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఫస్ట్ పిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడంతో వర్షాలలో స్పష్టమైన ప్రభావం కనిపిస్తోంది. వర్షాల జాడలేదు. ముందుగా పడాల్సిన వర్షాలు ముఖం చాటేస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు ఖాళీగా కనిపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల గమనం మందగించడంతో.. దేశంలోని సగానికి పైగా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం.. ఈ సీజన్లో దేశవ్యాప్త సగటు

మిగతా 2లో

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి!

## గవర్నర్ కోటా కింద రెండు పదవులు ఖాళీ

## టిడిపిలో ఆశావహులు అధికం

## ఆ ఇద్దరి నేతలకు ఛాన్స్

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. వచ్చే నెలలో ఇద్దరు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. గవర్నర్ కోటాలో నియమితులైన వైసీపీ నేతలు జాకియా ఖానం, పండుల రవీంద్రబాబు ఎమ్మెల్సీలుగా జూలై నెలలో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్తగా ఇద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియామకం జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటినుంచే ఆశావాహులు తమ ప్రయత్నాలను మొదలుపెట్టారు.




# రేరా చైర్మన్ గా శ్రీనివాసరాజు!

### రిటైర్డ్ ఐఏఎస్ ను నియమించిన తెలంగాణ సర్కార్

### ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ మోస్ట్ అధికారిగా గుర్తింపు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో** :తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ నూతన చైర్మన్గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

2లో

# ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్.

### చంద్రబాబుతో భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ మిట్టల్ భేటీ

### రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై కీలక చర్చలు



# రేవంత్ కాదు హిట్లర్ రెడ్డి!

## కొత్త పేరు పెట్టిన కేటీఆర్

### ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం కేసిఆర్ కు ప్రశంస

### పిచ్చోడి చేతిలో తెలంగాణ రాష్ట్రం

### గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైర్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** మరోసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నారు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆయన పేరు ఇకనుంచి హిట్లర్ రెడ్డిగా పిలుస్తానని తేల్చి చెప్పారు. తెలంగాణ ద్రోహి చేతికి రాష్ట్రం చిక్కిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ పాలనను



# అసంతృప్తిలో రాములమ్మ!

## సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు

## స్వపక్షంలో విపక్షంగా మారిన ఎమ్మెల్సీ విజయశాంతి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కాంగ్రెస్ ఎమ్మెల్సీ రాములమ్మ రెబెల్ గా మారుతున్నారా? సొంత పార్టీపై ఆమె తిరుగుబాటు చేస్తున్నారా? స్వపక్షంలో విపక్షంగా మారుతున్నారు ఎందుకు? ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతున్నారా?

మిగతా 2,3లో



# టీటీడీకి భారీ విరాళం!

## 27. 5 కోట్ల వితరణగా అందజేసిన అనంత్ అంబానీ

## 25 ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు

## గోశాల నిర్వహణకు సహకారం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** తిరుమల తిరుపతి దేవస్థానానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ

మిగతా 2,లో



# కడప ఎంపీగా పోటీ చేయను!

## జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెప్పిన వైయస్ అవినాష్ రెడ్డి

## చుట్టుముడుతున్న కేసులు, పట్టు బిగిస్తున్న కూటమి నేతలే కారణం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** కడప ఎంపీ అవినాష్ రెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెబుతారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారా? ఒకవేళ పార్టీలో ఉన్న కడప ఎంపీగా పోటీ చేయరా?



# అసంతృప్తిలో రాములమ్మ!

లేకుంటే మంత్రివర్గంలో స్థానం దక్కలేదన్న బాధతో ఉన్నారా? తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో దీనిపైనే ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా ఆమె రేవంత్ సర్కారును ఇరుకున పెట్టేలా వ్యవహరిస్తున్నారు. మండలిలో ప్రభుత్వం పైనే విమర్శలు చేస్తున్నారు. దీంతో విజయశాంతి పై చర్చ నడుస్తోంది.

**మంత్రి పదవి హామీ..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విజయశాంతికి అనూహ్యంగా ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఆమె పార్టీలో చేరినప్పుడే ఎమ్మెల్సీ తో పాటు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారట. ఆ హామీ ప్రకారం విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. కానీ మంత్రి పదవి మాత్రం ఆలస్యం అవుతోంది. మొన్న మదిన ఢిల్లీ ప్రయత్నాలు కూడా చేశారు. కానీ రోజురోజుకు విస్తరణ ఆలస్యం అవుతోంది. ఈ తరుణంలో విజయశాంతి తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే సొంత పార్టీతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొన్న మండలిలో భారీ ప్రకటన చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారి పోరాటాల వల్లే పదవులు వచ్చిన విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించడం అప్పట్లో సంచలనంగా మారింది.

**సమస్యలపై దృష్టి..**

తాజాగా ఆటో డ్రైవర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు విజయశాంతి. వారి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ఇంకోవైపు విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టారు. ఫీజు రియంబర్స్మెంట్ పై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. విద్యాసంస్థల్లో సౌకర్యాల గురించి ప్రశ్నించారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు విజయశాంతి. అవసరం అనుకుంటే దీనిపై హై కమాండ్ కు ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధపడుతున్నారట విజయశాంతి.

**బిజెపి ద్వారా ఎంట్రీ..**

భారతీయ జనతా పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు విజయశాంతి. తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్న ఆమె అగ్ర కథానాయకిగా కొనసాగుతూ వచ్చారు. అటు తరువాత తెలంగాణ ఉద్యమంలో భాగంగా తల్లి తెలంగాణ పార్టీని ఏర్పాటు చేశారు. అప్పటి గులాబీ బాస్ పిలుపుమేరకు తన తల్లి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. అలా తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి మెదక్ ఎంపీ అయ్యారు. కెసిఆర్ తో వచ్చిన విభేదాలతో మరోసారి ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరారు. అయితే మొన్నటి ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. ఆ పార్టీకి మద్దతుగా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అయితే బిజెపి పెద్దగా అవకాశాలు కల్పించలేదు రాములమ్మకు. దీంతో 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఎమ్మెల్సీ పదవి కేటాయించారు. కానీ మంత్రి పదవి ఆలస్యం అవుతుండడంతో తీవ్ర అసహనం చెందుతున్నారట రాములమ్మ. అందుకే రేవంత్ సర్కారును ఇరకాటం లో పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆమె ప్రభుత్వంతో పని చేయించేందుకే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. మంత్రి పదవి కోసమే ఇలా సౌండ్ చేస్తున్నారు అని అన్నవారు కూడా ఉన్నారు.

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి!

అయితే దాదాపు పదిమంది వరకు ఆశావహులు ఉండగా.. రెండు పదవులు మాత్రమే ఉన్నాయి.

**ఎంతోమంది ఆశావహులు..:** మొన్నటి ఎన్నికల్లో రకరకాల రూపంలో పార్టీకి చాలా మంది పని చేశారు. కొందరు టిక్కెట్లు కూడా వదులుకున్నారు. అటువంటి వారు ఇప్పుడు ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్నారు. మొన్ననే రాజ్యసభ సభ్యుల భర్తీ జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీల భర్తీ కూడా టిడిపి హై కమాండ్ కు తలనొప్పిగా మారింది. దాదాపు పది మంది వరకు ఆశావహులు ఉన్నారు. వంగవీటి రాధాకృష్ణ, బుద్ధ వెంకన్న, దేవినేని ఉమామహేశ్వరరావు, పిఠాపురం వర్మ, మహాసేన రాజేష్ వంటి వారు పదవులను ఆశిస్తున్నారు.

**ఉమా, వర్మ వైపు మొగ్గు..**

మొన్నటి ఎన్నికల్లో బీసీలతో ఓసీలకు ఛాన్స్ ఇచ్చారు రాజ్యసభ పదవుల ఎంపికలో.. ఈసారి మాత్రం పార్టీ కోసం పనిచేసే వారికి.. పార్టీ కోసం టికెట్లు వదులుకున్న వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా దేవినేని ఉమామహేశ్వరరావు తో పాటు పిఠాపురం వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. పెనమలూరు టిక్కెట్టు వసంత కృష్ణ ప్రసాద్ కోసం వదులుకున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. 2019 నుంచి 24 మధ్య టీడీపీ బలోపేతం కోసం కృషి చేశారు ఉమా. కానీ చివరి నిమిషంలో వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలో చేరారు. చంద్రబాబు ఆదేశాలతో తన టిక్కెట్ వదులుకున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. పిఠాపురం వర్మ సైతం పవన్ కళ్యాణ్ కోసం తన టిక్కెట్ వదులుకున్నారు. ఈ ఇద్దరు నేతలకు అప్పట్లో ఎమ్మెల్సీ పదవుల హామీ ఉంది. అందుకే ఈసారి కి ఇద్దరకు ఎమ్మెల్సీ పదవులు ఖాయం చేస్తారని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

## ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్..

ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక సమావేశం నిర్వహించారు. ప్రముఖ టెలికాం దిగ్గజం భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపక ఛైర్మన్ సునీల్ భారతీ మిట్టల్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన కనెక్టివిటీని అందించడం, డిజిటల్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# దేశం.. ఆర్థిక సంక్షోభం!

వర్షపాతం లోటు భారీగా ఉండే ప్రమాదం ఉంది. ఇది దేశ ఆహార భద్రతపై నేరుగా ప్రభావం చూపనుంది.

**నిండుకున్న జలాశయాలు.**

ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా జూన్ నాటికి నిండాల్సిన కర్ణాటక, కేరళ, తమిళనాడులోని ప్రధాన ప్రాజెక్టులు ఈసారి వెలవెలబోతున్నాయి, కావేరి, కృష్ణా బేసిన్లలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. దక్షిణాదిలోని ప్రధాన నగరాల్లో ఎప్పటికీ తాగునీటి ఎద్దడి సంకేతాలు కనిపిస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన జలవనరులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వర్షాలు కురవకుంటే మాత్రం అంతర్రాష్ట్ర జలవివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి.

**ఖాళీగా ప్రాజెక్టులు..**

తెలుగు రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది ఈ విపత్తు. ఉభయ రాష్ట్రాలకు జీవనాడిగా భావించే



శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక ల నుంచి భారీగా వరద వస్తేనే ఈ డ్యామ్ లు నిండుతాయి. కానీ ప్రస్తుతం కృష్ణా నది ఎగువ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు ముఖం చాటేసాయి. గత ఏడాది తరహాలో ఈసారి జలాశయాలు నిండుతాయా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

గోదావరి బేసిన్ లోను ఇదే పరిస్థితి ఉంది. రాయలసీమకు తాగునీరు, మిగతా ప్రాంతాలకు సాగునీరు అందించడం సవాలుగా మారనుంది.

**సంక్షోభం తప్పదా**

వ్యవసాయం సంక్షోభానికి గురికావడం ఖాయం అన్న అంచనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఖరీఫ్ పై ఆశలు వదులుకోవాల్సిందే నన్న సంకేతాలు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మిరప, వేరుశెనగ సాగు చేసి రైతులు ఎప్పటికీ విత్తనాలు వేయడానికి వెనుకంజ వేస్తున్నారు. కాలానుగుణంగా వర్షాలు పడకపోతే దిగుబడును గణనీయంగా తగ్గుముఖం పడతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపడం ఖాయం. దీని ప్రభావం మార్కెట్లపై పడి పప్పు ధాన్యాలు, కూరగాయలు, నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉంది. ఇది కేవలం వాతావరణ సమస్య కాదు. ఆర్థిక సంక్షోభానికి దారి తీసే ముప్పు కూడా.

# రేవంత్ కాదు హిట్లర్ రెడ్డి!

ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ప్రశంసిస్తున్నారని చెప్పుకొచ్చారు. కెసిఆర్ దార్శనికతకు, ఆయన పరిపాలన దక్షతకు ఇతర ముఖ్యమంత్రుల ప్రశంసలే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా కెసిఆర్ ను ప్రశంసించకుండా ఉండలేకపోయారని చెప్పుకొచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్మించిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి ఆశ్చర్యపోయారని చెప్పారు. మేఘాలయ సీఎం స్వయంగా తనకు ఫోన్ చేసి.. ఇంతటి అద్భుతమైన సాంకేతిక వ్యవస్థ దేశంలోనే మరి ఎక్కడా లేదని కొనియాడారు అని చెప్పారు. నిన్ననే మహేశ్వరం గులాబీ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**పోరాట యోధుడు కేసీఆర్..**

కెసిఆర్ ను ఒక పోరాట యోధుడితో పోల్చారు కేటీఆర్. నాడు ఉద్యమ నాయకుడికి ప్రజలు పగ్గాలు అప్పగిస్తే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాకెట్ వేగంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో.. పొరపాటునో, గ్రహపాటునో ఒక తెలంగాణ ద్రోహి చేతికి రాష్ట్రం చిక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓ పిచ్చోడి చేతిలో రాయి ఉంటే చుట్టుప్రక్కల ఉండే కొద్ది మందికి మాత్రమే నష్టమని.. కానీ అదే పిచ్చోడి చేతిలో ఒక రాష్ట్రమే ఉంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోతుందని మండిపడ్డారు.

**ప్రజా కంటక పాలన..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించడం విశేషం. ఆయన కు హిట్లర్ ఆదర్శంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. సాధారణంగా పాలకులు శ్రీరామచంద్రుడినో.. బాబా సాహెబ్ అంబేద్కర్ నో ఆదర్శంగా తీసుకుంటారని.. కానీ నరకాసురుడు, రావణాసురుడు ని మించిన నియంత అయిన హిట్లర్ రేవంత్ రెడ్డి ఆదర్శంగా తీసుకున్నానని స్వయంగా ఒప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ఇకనుంచి రేవంత్ రెడ్డి పేరును హిట్లర్ రెడ్డి అని పిలుస్తానని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కడప ఎంపీగా పోటీ చేయను!

(మొదటి పేజీ తరువాయి)

ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డికి చెప్పేసారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇటీవల జగన్ మోహన్ రెడ్డిని కలుసుకున్న అవినాష్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని తేల్చి చెప్పినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**దశాబ్దాలుగా హవా..**

కడప జిల్లా అంటేనే వైయస్సార్ కుటుంబానికి పెట్టని కోట. గత నాలుగున్నర దశాబ్దాలుగా ఆ కుటుంబ హవా నడుస్తోంది కడప జిల్లాలో. 1978లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేశారు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి. ఆ ఎన్నికల్లో గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. అది మొదలు పులివెందులతో పాటు కడప జిల్లాలో ఆ కుటుంబ హవా నడుస్తూ వచ్చింది. అయితే రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో బిజీగా ఉన్న తరుణంలో జిల్లాతో పాటు పులివెందుల బాధ్యతలు చూసుకునేవారు వైయస్ వివేకానంద రెడ్డి. కానీ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జరిగిన పరిణామాలతో వివేకానంద రెడ్డి ఒంటరి అయ్యారు. అయినా కడప జిల్లా పై తన మార్కు రాజకీయ ప్రభావాన్ని చూపిస్తూ వచ్చారు.

**పెరిగిన ప్రాధాన్యం..**

జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన తరువాత అవినాష్ రెడ్డి ప్రాధాన్యం పెరిగింది. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వివేకానంద రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోయారు. 2014 తర్వాత వైసీపీలోకి వచ్చారు. కానీ అప్పటికే కడప జిల్లాతో పాటు పులివెందుల బాధ్యతలు చూస్తున్నారు అవినాష్ రెడ్డి. అలా 2019లో అవినాష్ రెడ్డిని తప్పించి షర్మిలను కడప ఎంపీగా గెలిపించుకుందామని వివేకానంద రెడ్డి ప్రతిపాదించారు. ఇంతలోనే వివేకానంద రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. అయితే ఈ హత్య వెనుక అవినాష్ రెడ్డి ఉన్నారు అన్నది సునీతతో పాటు షర్మిల ఆరోపణ. ఈ కేసులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి కూడా అరెస్టయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వివేకానంద రెడ్డి హత్య అంశం ప్రభావం చూపింది. కేవలం తక్కువ ఓట్లతోనే ఎంపీగా బయటపడ్డారు అవినాష్ రెడ్డి.

**మళ్లీ దర్యాప్తు ప్రారంభం..**

అయితే ఇప్పుడు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను మళ్లీ మొదలుపెట్టనుంది సిబిఐ. పైగా ఏపీలో కూటమి అధికారంలో ఉంది. కేంద్రంలో ఎన్డీఏలో తెలుగుదేశం కీలక భాగస్వామిగా ఉంది. కచ్చితంగా దాని ప్రభావం ఈ కేసు విచారణలో ఉంటుంది. ఆ విషయం అవినాష్ రెడ్డికి తెలుసు. మరోవైపు టిడిపి కూటమినేతలు కడపలో బలంగా ఉన్నారు. బీటెక్ రవి, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రాజకీయంగా పట్టు బిగిస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీగా పోటీ చేస్తే ప్రతికూల ఫలితం రావడం ఖాయం. అందుకే అవినాష్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని తేల్చి చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ముందు తేల్చి చెప్పినట్లు ప్రచారం నడుస్తోంది.

# టీటీడీకి భారీ విరాళం!

భారీ విరాళం అందజేశారు. రూ.27.5 కోట్ల విరాళం అందించి ఉదారత చాటుకున్నారు. ఆదివారం వేకువ జామున తిరుమలకు చేరుకున్న ఆయన.. స్వామివారిపై తనకున్న అపారమైన భక్తిని చాటుకుంటూ తలనీలాలు సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీవారి అత్యంత పవిత్రమైన సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఘర్షణ అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులు, వేద పండితులు ఆయనకు శేష వస్త్రం కప్పి, ఆశీర్వచనాలు అందించారు. ప్రసాదాలను అందజేశారు.

**గ్రీన్ విప్లవానికి నాంది..**

తిరుమల క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణ, పశు సంరక్షణకు ఊతం ఇచ్చేలా తిరుమల కొండపై గ్రీన్ విప్లవానికి నాంది పలకనున్నారు. అందులో అనంత్ అంబానీ భాగస్వామ్యం అయ్యారు. దర్శనం ముగించుకున్నానంతరం టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరితో సమావేశం అయ్యారు అనంత్ అంబానీ. తిరుమల రవాణా వ్యవస్థను మరింత పర్యావరణహితంగా మార్చేందుకు ఏకంగా రూ.27.5 కోట్ల విలువైన భారీ విరాళాన్ని ప్రకటించారు. అందులో భాగంగా టీటీడీకి 25 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులను అందించనున్నట్లు వెల్లడించారు. ఘాట్ రోడ్లలో కాలుష్యాన్ని తగ్గించి భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన ప్రయాణాన్ని అందించడంలో ఈ బస్సులు కీలకపాత్ర పోషించనున్నాయి.

**బస్సుల నిర్వహణ సైతం..**

ఎలక్ట్రిక్ బస్సుల సుదీర్ఘ నిర్వహణకు సంబంధించిన బాధ్యతలను కూడా రిలయన్స్ ఇండస్ట్రీస్ తీసుకోనుంది. ఈ 25 ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు అవసరమైన 50 మంది డ్రైవర్ల జీతభత్యాలను కూడా భరించనుంది. దీంతో టీటీడీపై అదనపు భారం పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. వాహనాల రీఛార్జింగ్ కోసం కొండపై అత్యాధునిక చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సైతం రిలయన్స్ సంస్థ పూర్తి సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని అందించేందుకు అంగీకరించింది.

**జంతు సంరక్షణ పై శ్రద్ధ..**

మరోవైపు జంతు సంరక్షణ పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్ణయించారు. అందుకు సైతం సాయం చేసేందుకు ముందుకు వచ్చారు అనంత్ అంబానీ. తిరుమల శ్రీవారి గోశాల అభ్యున్నతికి సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్ లోని జామ్ నగర్ లో రిలయన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వంతారా ప్రాజెక్టు తరహాలోనే.. తిరుమల గోశాలను కూడా సర్వాంగ సుందరంగా ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. ఆత్యాధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన సంరక్షణ పద్ధతులు, అంతర్జాతీయ స్థాయి పశువైద్య సేవలతో ఈ గోశాలను మోడల్ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు టీటీడీతో కలిసి పని చేసేందుకు సమ్మతించారు అనంత్ అంబానీ.

# రేరా చైర్మన్ గా శ్రీనివాసరాజు!

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరాజు నియమితులయ్యారు. వేరా చైర్మన్ గా ఉన్న సత్యనారాయణ వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఎట్టకేలకు ఆయన స్థానాన్ని భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శరవేగంగా విస్తరిస్తున్న తెలంగాణ రియల్ ఎస్టేట్ గ్రంథాన్ని మరింత పారదర్శకంగా పర్యవేక్షించేందుకు, కొనుగోలుదారుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నియామకాన్ని చేపట్టింది.

**సుదీర్ఘమైన అనుభవం..**

శ్రీనివాసరాజు సీనియర్ ఐఏఎస్ అధికారి. బ్యూరోక్రసీలో సుదీర్ఘమైన, సమర్థవంతమైన ట్రాక్టర్ ఉంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పనిచేశారు. విభజన అనంతరం తెలంగాణలోని పలు కీలక శాఖలో ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా ఆయన సుదీర్ఘకాలం పాటు సేవలు అందించారు. తిరుమలలో సామాన్య భక్తులకు వసతులు మెరుగుపరచడంలో, లడ్డూ ప్రసాదం పంపిణీ వ్యవస్థను డిజిటలైజేషన్ చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**తెలంగాణ క్యాడర్లో..**

తెలంగాణ క్యాడర్లో ఆయన పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి గా సమర్థవంతంగా పనిచేశారు. ఐఏఎస్ సర్వీసు నుంచి రిటైర్ అయిన తర్వాత కూడా ఆయన పరిపాలన అనుభవాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. గత ఏడాది ఆయనకు రాష్ట్ర మౌలిక వసతులు, ప్రాజెక్టుల ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. ఇప్పుడు తాజాగా... రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, కీలకమైన రేరా చైర్మన్ పగ్గాలను అప్పగించింది.

**అక్రమాలపై ఉక్కు పాదం.**

భాగ్యనగరం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీ ఎత్తున సాగుతోంది. అనుమతులు లేని వెంచర్లు, ఫ్రీ లాంచ్ మోసాలు, బిల్డర్ల అక్రమాలపై ఉక్కు పాదం మోపడమే లక్ష్యంగా.. కొత్త చైర్మన్ రంగంలోకి దిగుతున్నారు. నిబంధనలను కఠినంగా అమలు చేస్తూనే.. నిర్మాణరంగంలో జవాబుదారీతనాన్ని పెంచేలా శ్రీనివాస రాజు నేతృత్వంలో.. కొత్త రేరా బోర్డు సంస్కరణలు తీసుకొస్తున్న ఆశాభావం ఉంది.

# మునుగోడులో సరైనోడు!



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఎదురుగా ధీటైన అభ్యర్థి

## ఈఎల్వి భాస్కర్ ను సిద్ధం చేస్తున్న భారత రాష్ట్ర సమితి

## భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ గా నియోజకవర్గానికి సుపరిచితులు

## విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో విస్తృత సేవలు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ ఎమ్మెల్యేగా మాస్ లీడర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. తనకంటూ ఒక ప్రత్యేకత తో ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మమేకం అవుతూ.. బలమైన క్యాడర్ను సంపాదించుకొని వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హవాకు బ్రేక్ వేయాలని గులాబీ పార్టీ భావిస్తోంది. వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని చూస్తోంది. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితి చూపు ఈఎల్ వి భాస్కర్ పై పడినట్లు తెలుస్తోంది. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్గా మునుగోడు ప్రజలకు ఇప్పటికే భాస్కర్ సుపరిచితులయ్యారు. విస్తృత సేవలతో ప్రజల్లోకి బలంగా వెళ్తున్నారు. ఆయన అయితే బలమైన అభ్యర్థి అవుతారని.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఢీకొట్టగలరని పొలిటికల్ వర్గాలు భావిస్తున్నాయి.

**ప్రముఖ పారిశ్రామికవేత్త..**

మునుగోడు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ ఇరుగండ్ల భాస్కర్ ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆయన స్వగ్రామం మునుగోడు మండలం పరిధిలో ఉంది. రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, హాస్పిటాలిటీ వంటి రంగాల్లో ఆయన రాణించారు. ఈఎల్వి గ్రూప్ చైర్మన్ గా ఉన్నారు. ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ద్వారా మునుగోడు నియోజకవర్గాల్లో విద్య, వైద్యం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పేదలకు ఉచిత సేవలు, సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల వాటిని మరింత విస్తృతం చేశారు. అయితే ఇదంతా భవిష్యత్తు రాజకీయాల కోసమే చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. కానీ ఈ ఎల్ వి భాస్కర్ మాత్రం ఏ రాజకీయ పార్టీకి అనుకూల ప్రకటనలు చేయడం లేదు. అయితే వచ్చే ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఈ యల్ వి భాస్కర్ ను గులాబీ పార్టీ ప్రయోగించనున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.

**కోమటిరెడ్డిని తట్టుకోవాలంటే..**

ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించారు. దాదాపు 40 వేల కోట్ల మెజారిటీతో గెలిచారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని తట్టుకోవడం ప్రభాకర్ రెడ్డికి అంత సులువు కాదు. అందుకే గులాబీ పార్టీ ప్రత్యామ్నాయ నేత కోసం ఆలోచన చేస్తోంది. ఆర్థికంగా బలమైన నేత, ఆపై క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడు, ప్రజలతో మమేకమయ్యే నేత అయితే రాజగోపాల్ రెడ్డి ని ఓడించగలరు అని బిఆర్ఎస్ అగ్రనాయకత్వం ఆలోచిస్తోంది. పైగా ప్రభాకర్ రెడ్డి ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదన్న టాక్ గులాబీ పార్టీలోనే ఉంది. అందుకే ఆయనను పక్కకు తప్పించి ఈ ఎల్ వి భాస్కర్ ను రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.

### రెడ్డి సామాజిక వర్గం నేతలు..

**ము**నుగోడు లో రెడ్డి సామాజిక వర్గం నేతల ప్రాబల్యం ఎక్కువ. ఇప్పటివరకు ఆ నియోజకవర్గంలో ఆ సామాజిక వర్గం వారే గెలుస్తూ వస్తున్నారు. కానీ ఈసారి అందుకు భిన్నంగా అడుగులు వేస్తోంది భారత రాష్ట్ర సమితి. ఈ ఎల్ వి భాస్కర్ ను రంగంలోకి దించడం ద్వారా.. త్రిముఖ పోటీలో ఘనవిజయం సాధించాలన్న ఆలోచన చేస్తోంది. ఇక్కడ భారతీయ జనతా పార్టీ సైతం పోటీలో ఉంది. ఆ పార్టీకి సైతం బలమైన కేడర్ ఉంది. కానీ బిఆర్ఎస్ మాత్రం భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఎల్.వి భాస్కర్ ను రంగంలోకి దించడం ద్వారా.. మునుగోడును సొంతం చేసుకోవాలని ప్రణాళిక వేస్తోంది. అయితే రాజకీయ రంగ ప్రవేశం పై ఈ ఎల్వి భాస్కర్ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. అయితే ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలు ఉండడంతో.. మునుగోడు పోటీ విషయంలో ఈ ఎల్ వి భాస్కర్ ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనమే.





# మూడుసార్లు కొలిచారు.. రోడ్డు మాత్రం మరిచారు'

## పదేళ్లుగా బురదలోనే చెన్నారం పాండవ చెలక రహదారి..

## "మంత్రి గారు, మేము మీకు ఓట్లేశాం, మా రోడ్డు వేయించండి"

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి,"ఎన్నికలప్పుడు ఫొటోలకు పోజులు, గెలిచాక మా రోడ్డుకు దిక్కులేదు" అని నేలకొండపల్లి మండలం చెన్నారం పాండవ చెలక కాలని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. గత పదేళ్లుగా చినుకు పడితే చాలు చెరువులా మారే తమ ఊరి రహదారిని ముగ్గురు నేతలు, మూడుసార్లు కొలిచి వెళ్లారే తప్ప ఒక్క అడుగు రోడ్డు వేయలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెన్నారం గ్రామంలోని ఈ రహదారి పరిస్థితి వర్షాకాలం వస్తే వర్ణనాతీతం. మోకాళ్లలోతు నీరు, బురదతో వాహనాలు వెళ్లలేని స్థితి. స్కూలుకు వెళ్లే పిల్లలు, ఆసుపత్రికి వెళ్లే రోగులు, వృద్ధులు ప్రతిరోజూ నరకం అనుభవిస్తున్నారు

**హామీల వరద.. పనులు మాత్రం శూన్యం**

"గత పదేళ్లలో ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు మారారు. కానీ మా రోడ్డు తలరాత మారలేదు. మూడుసార్లు జేసీబీలు తెచ్చి, టేపులు పట్టి కొలతలు వేశారు. 'వచ్చే నెలలోనే పనులు మొదలు' అని చెప్పారు. ఫొటోలు పేపర్లలో వచ్చాయి. కానీ రోడ్డు మాత్రం అలాగే ఉంది" అని సుతారి మేస్త్రి మహేష్ ఆవేదనతో తెలిపాడు.

**'మా పైన కక్ష ఎందుకు?**

"మంత్రి గారు, మా రోడ్డుపై కక్ష సాధింపు ఏమైనా ఉందా? గ్రామంలో కొందరు లీడర్ల మాటలు విని మా ఊరిని పట్టించుకోవడం లేదు. మేము మీకు ఓట్లు వేశాం. మా బాధలు తీర్చాల్సిన బాధ్యత మీపై ఉంది" అని యువకులు ప్రశ్నిస్తున్నారు. పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు. ఈ సమస్యపై గ్రామ పంచాయతీ నుండి కలెక్టరేట్ వరకు వందలాది వినతిపత్రాలు ఇచ్చామని, కానీ ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. "ఓట్ల కోసం గడపగడపకూ వచ్చిన నాయకులు, సమస్యలు చెప్పుకోవడానికి వెళితే కనిపించడం లేదు" అని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తామని చెన్నారం వాసులు ఆవేదనతో అన్నారు.



# మేం సిద్ధం.. మీరు సిద్ధమా?

'మా ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే.. కాంగ్రెస్ రెండున్నరేళ్లలో ఏమీ చేయలేదని బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కేసీఆర్ శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉంటే కేటీఆర్, హరీశ్‌లు బిల్లారంగా తరహాలో తెలంగాణలో తిరుగుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం పోవాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి ప్రజలు అలా ఏమీ కోరుకోవడం లేదు. వారి కుటుంబం, వారికి సంబంధించిన వారే కోరుకుంటున్నారు. సింగరేణిలో టెండర్ ప్రక్రియ పూర్తి కాకముందే ఆరోపణలు చేశారు. వారు ఎన్ని నాటకాలు వేసినా తెలంగాణ ప్రజలు నమ్మరు. వారు సామాజికంగా బీఆర్ఎస్‌ను బహిష్కరించారు. 2034 వరకు మేమే అధికారంలో ఉంటాం. పదేళ్లు వెనక్కు తిరగకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం. మాకు ప్రజలు అండగా ఉండాలి..' అని సీఎం కోరారు. 'బీఆర్ఎస్ త్యాగాల పునాదులపై తెలంగాణ వచ్చిందన్నారు. మీవి త్యాగాలా? ఆ పేరుతో రాజీనామాలు చేసి ఎన్నికలు తెచ్చి కలెక్షన్లు చేశారు. మీరు చేసినవే త్యాగాలంటే.. కొండా లక్ష్మణ్ బాపూజీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన త్యాగాలను ఏమనాలి? 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ మంత్రి పదవి తీసుకోలేదు. మలి దశ ఉద్యమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవి వదిలేసి, నల్లగొండ గడ్డపై తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారు. తెలంగాణ వచ్చాకే పదవి తీసుకుంటానని ప్రతినబూని వచ్చాకే మళ్లీ మంత్రి పదవి తీసుకున్నారు. రూ.100 పెట్రోలు తెచ్చుకుని 1 రూపాయి అగ్గిపెట్టె తెచ్చుకోలేని హరీశ్‌రావుది త్యాగమా? శ్రీకాంతచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్యలది త్యాగమా? అగ్గిపెట్టె హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసినప్పుడు తెలంగాణ అప్పులు రూ.69 వేల కోట్లు ఉంటే బీఆర్ఎస్ పాలనలో రూ.8.11 లక్షల కోట్లకు పెంచారు.

# ఎంబీబీఎస్ విద్యార్థికి ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చేయూత

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని పట్టిపల్లి గ్రామానికి చెందిన డెంకని ఈశ్వర్ సాయి, నీట్‌లో 416 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3558 ర్యాంకుతో, కొమరంభీం ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. వ్యవసాయ కూలీలైన జానయ్య, ఈశ్వరమ్మ దంపతుల కుమారుడైన ఈశ్వర్ సాయి, చిన్ననాటి నుంచి కష్టపడి చదివి డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాడు. అయితే ఎంబీబీఎస్ చదువుకు అవసరమైన ఫీజులు, పుస్తకాలు, హాస్టల్ ఖర్చుల భారం మోయలేక ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించారు. విద్యాదానమే మహాదానమని నమ్మే భాస్కర్, ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తారు. ఆయన ఆదేశాల మేరకు సోదరుడు అశోక్ ఆదివారం వట్టిపల్లి గ్రామానికి వెళ్లి ఈశ్వర్ సాయికి 50 వేల రూపాయల నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..పేద విద్యార్థులను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈశ్వర్ సాయి లాంటి గ్రామీణ ప్రతిభ రేపటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా విద్య, వైద్య రంగాల్లో చేస్తున్న సేవలు అమోఘం. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వైద్య శిబిరాల ద్వారా వందలాది కుటుంబాలకు వెలుగు నింపిన భాస్కర్ నిబద్ధత, సేవా నిరతి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. కేవలం ఆర్థిక సాయంతో ఆగకుండా విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం భాస్కర్ ప్రత్యేకత. సకాలంలో ఆదుకున్న భాస్కర్‌కు ఈశ్వర్ సాయి తల్లిదండ్రులు జానయ్య, ఈశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి గ్రామ సర్పంచ్ శిరసవాడ బిక్షమయ్య, వార్డు మెంబర్లు ముత్యాలు, లింగస్వామి, నాయకులు పగడాల రఘు, వట్టికోటి శేఖర్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల చిరునవ్వు కాపాడేది రెండు చుక్కలే, పోలియో రహిత సమాజమే మన అందరి లక్ష్యం

## మన్సురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.



**ఎల్బీనగర్ జూన్ 28, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాల్ రెడ్డి నగర్ బస్తీ లోని వినాయక మండపంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, మన్సూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి మరియు వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. 0--5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి, ప్రతి చిన్నారి ఆరోగ్య పరిరక్షణకు సమాజం బాధ్యతగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు చుక్కలు జీవితాంతం రక్షణ అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేస్తూ, అర్హులైన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అమిత, సూపర్వైజర్ భూషణ్, ఏఎన్ఎం సహిస్తా మరియు స్థానికులు గోపి కృష్ణ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



## ఎల్బీనగర్ డిఫెన్స్ కాలనీ పార్కులో మీ సురక్ష కార్యక్రమం

ఎల్బీనగర్ జూన్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : ఎల్బీనగర్ లోని డిఫెన్స్ కాలనీ పార్కులో ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య పర్యవేక్షణలో మీ సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులను ఉద్దేశించి ఏసిపి కృష్ణయ్య మాట్లాడుతూ సైబర్ నేరాలు మరియు వాటి నివారణ చర్యలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన, షీ టీమ్స్ సేవలు, డయల్ 100 కాల్స్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాలను మరియు నిబంధనలు, నీ సురక్ష నమోదు, సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత గురించి కాలనీవాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ఎల్బీనగర్ పోలీసులు, డిఫెన్స్ కాలనీ, దుర్గా నగర్ కాలనీ, మాధవ్ నగర్ కాలనీ, మరియు ఎస్ వి కాలనీవాసులు పాల్గొన్నారు.

## దిల్సుక్ నగర్ మున్సిపల్ కాలనీలో జంగ తులసీదాస్ అనే వ్యక్తి అదృశ్యం

**మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న చైతన్యపురి పోలీసులు**



ఎల్బీనగర్ జూన్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : దిల్సుక్ నగర్ మున్సిపల్ కాలనీలో తన తండ్రి జంగ తులసీదాస్ (రిటైర్డ్ ఉద్యోగి)ఈ నెల 22న సాయంత్రం ఏడు గంటల సమయంలో పాలు తీసుకు వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడు అని, ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు అని జంగా కృష్ణ కీర్తి చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చుట్టుప్రక్కల కాలనీలలో బంధువుల ఇండ్లలో వెతికిన అతని ఆచూకీ దొరక పోవడంతో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నాము అని చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు. తులసీదాస్ గతంలో కూడా ఇలాగే ఒకసారి మిస్ అయి మళ్ళీ తనంతట తానే ఇంటికి వచ్చాడు అని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## వేతన ఒప్పందం కొరకు పోరుబాట

**జులై 1న కొత్తగూడెం కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా**

**సింగరేణి కార్మికులకు సీఐటీయూ నేతల పిలుపు**



మందమర్రి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్): సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన, 12వ వేతన ఒప్పందం అమలు కోసం జూలై 1న కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టే ఈ పోరాటంలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ,కార్మికులకు రావాల్సిన 12వ వేతన కమిటీని ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.12వ వేతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి అమలు చేయాలని,తెలంగాణలోని బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం అమలు కోసం కోల్ ఇండియా వ్యాప్తంగా నాలుగు జాతీయ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జూలై 1న 'డిమాండ్ డే' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, లేకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు చెప్పారు. కార్మిక సమస్యలపై నాలుగు ప్రధాన సంఘాలు ఐక్యంగా పోరాడుతుండగా బీఎంఎస్ ఒంటరి వైఖరి అవలంబించడం సరికాదన్నారు. లేబర్ కోర్టుల సాకుతో వేతన ఒప్పందాన్ని ఆలస్యం చేయకుండా, కార్మికులకు రావాల్సిన వేతన ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్,నామాని సురేష్, అసిస్టెంట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్,ఏరియా ఆర్గనైజర్ బాస బోయిన కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు, శ్రీధర్, శ్రీకాంత్ హరీష్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాభిమానంతో జీవించేవాడే నిజమైన రాజు!

**మనిషి నిరంతరం ఏదో ఒక లక్ష్యం వైపు పరుగులు తీస్తూనే ఉంటాడు. నేటి ఆధునిక ప్రపంచంలో ఆ పరుగు మరింత వేగవంతమైంది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ధనం, పదవి, కీర్తి, అధికారం, సామాజిక హోదా వీటన్నింటిలోనూ మనం ఏదో ఒకదాన్ని సాధించడానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం. సమాజం కూడా వీటినే విజయానికి కొలమానాలుగా చూస్తోంది. కానీ, ఈ అంధకార పరుగులో మనం చాలాసార్లు మనకు తెలియకుండానే ఒక అత్యంత విలువైన సంపదను శాశ్వతంగా కోల్పోతాం.**

అదే మన ఆత్మగౌరవం.ఒక్కసారి అమ్ముడుపోయిన ఆత్మగౌరవం ఎంతటి కోట్లు కుమ్మరించినా మళ్ళీ తిరిగి రాదు. అందుకే మన పూర్వీకులు ఎంతో అనుభవంతో చెప్పారు.ఆత్మగౌరవం ఎట్టి పరిస్థితులలోను అమ్ముడుపోకూడదు అని. ఈ మాటలు కేవలం ఒక పాత సామెత కాదు, ఇవి ఒక అద్భుతమైన తాత్విక సత్యం. ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఒక ఉన్నతమైన జీవన సూత్రం మరియు మానవ ధర్మం.

అసలు ఆత్మగౌరవం అంటే ఏమిటి? చాలామంది దీనిని గర్వంతో లేదా అహంకారంతో ముడిపెడతారు. కానీ నిజానికి ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య చాలా సన్నని గీత ఉంది. అహంకారం అనేది పక్కవాడిని తక్కువ చేసి చూపిస్తే, ఆత్మగౌరవం అనేది తనను తాను గౌరవించుకునే నైతిక శక్తిని ఇస్తుంది. తన అంతర్గత నైతికతను, తన నిజాయితీని, తన స్వాభిమానాన్ని, తన మానవత్వాన్ని ఏ క్లిష్ట పరిస్థితిలోనూ వదులుకోకుండా నిలబడే ధైర్యమే ఆత్మగౌరవం.

పాశ్చాత్య తత్వవేత్త ఇమ్మాన్యుయేల్ కాంట్ చెప్పినట్లుగా ప్రతి మనిషికీ అంతర్గతమైన ఒక అమూల్యమైన గౌరవం ఉంటుంది. దానిని ప్రపంచంలోని ఏ ధనమూ కొనలేదు, ఏ శక్తీ లేదా అధికారమూ చెరపలేదు. మన తెలుగు సమాజంలో కూడా ఈ విలువ ఎంతో ప్రాచీనమైనది, పవిత్రమైనది. పోతన భాగవతంలో ప్రహ్లాదుడు రాజైన తన తండ్రికే ఎదురు నిలిచాడు, ఎందుకంటే అతని ఆత్మగౌరవం కేవలం ధర్మంపై మాత్రమే ఆధారపడింది. అలాగే, మన కవులు ఎప్పుడో ప్రశ్నించారు ఆత్మ శుద్ధి లేని ఆచారమెందుకు? అని. ఈ నైతిక ప్రశ్న ఈనాటి ఆధునిక సమాజంలో కూడా ప్రతిధ్వనిస్తూనే ఉంది.మన నిత్య జీవితంలో ఆత్మగౌరవం అమ్ముడుపోయే క్షణాలు చాలా సూక్ష్మంగా, నిశ్శబ్దంగా వస్తాయి. ఒక్కొక్కసారి మనం వాటిని గమనించలేనంతగా మన దినచర్యలో భాగమైపోతాయి. వాటిని మనం గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది.భయం వల్ల మారడం కార్యాలయంలో లేదా సమాజంలో ఒక ఉన్నతాధికారి ఎదుట స్పష్టమైన అన్యాయాన్ని చూస్తూ కూడా మౌనంగా ఉండటం. నా ఉద్యోగం పోతుందేమో, పైవాళ్ళు నన్ను ఇబ్బంది పెడతారేమో అని భయపడి సత్యాన్ని దాచడం ఆత్మగౌరవానికి మొదటి దెబ్బ. భయం మనిషిని బానిసను చేస్తుంది, కానీ ధైర్యం మాత్రమే మనిషిని మనిషిగా నిలబెడుతుంది.డబ్బు కోసం నీతిని వదలడం జీవితంలో ఒక్కసారి ఒక్క చిన్న అబద్ధం చెబితే చాలు, ఆ తర్వాత మరో అబద్ధం చెప్పడానికి మనసు చాలా సులభంగా ఒప్పుకుంటుంది. అలాగే, ఒక్కసారి అవినీతికి లొంగి లంచం తీసుకుంటే రెండోసారి అది ఒక అలవాటుగా మారిపోతుంది. ఈ నైతిక పతనంలో మన ఆత్మగౌరవం చిన్న చిన్న ముక్కలుగా అమ్ముడుపోతుంది.పొగడ్తల కోసం వ్యక్తిత్వాన్ని మార్చుకోవడం ఎవరైనా మనల్ని పొగిడినప్పుడు లేదా మనకు లాభం చేకూరుస్తారని అనుకున్నప్పుడు మనం మన నిజమైన అభిప్రాయాలను మార్చేసుకుంటాం. తప్పును కూడా ఒప్పు అంటూ నిజాన్ని దాచిపెడతాం. ఇది పొగడ్త అనే ముఖచాయతో ఆత్మగౌరవాన్ని అమ్ముకోవడమే.సామాజిక ఒత్తిడికి తలొగ్గడం అందరూ ఆ తప్పు మార్గంలోనే వెళ్తున్నారు కదా, మనమొక్కరమే మారితే ఏం లాభం? అనే ధోరణి నేడు పెరిగిపోయింది. ఇది ముమ్మాటికీ ఆత్మగౌరవ హత్యే అవుతుంది. ఒక పెద్ద సమూహం అంతా కలిసి తప్పు చేసినా అది ఎప్పటికీ తప్పే అవుతుంది కానీ మెజారిటీ ఉందన్న కారణంతో



అది ఒప్పుగా మారలేదు.చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే, ఆత్మగౌరవాన్ని కాపాడుకున్న మహానుభావులు ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారు. దాన్ని అమ్ముకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు. మహాత్మా గాంధీ గారు దక్షిణాఫ్రికాలో రైల్లో నుండి తోసివేయబడినప్పుడు, తన ఆత్మగౌరవాన్ని రక్షించుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఆ ఒక్క చిన్న నిర్ణయమే ఒక దేశాన్ని స్వతంత్రం వైపు నడిపించింది.డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారు సమాజంలో అనేక అవమానాలు భరించినా, తన ఆత్మగౌరవాన్ని ఆయుధంగా చేసుకుని భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారు. విద్య, సంఘటన, సంఘర్షణ అని ఆయన చెప్పిన మాటలు ఆత్మగౌరవ పోరాటానికి మూలస్తంభాలు. తెలుగు చరిత్రలో శ్రీకృష్ణదేవరాయలు తన రాజ్యాన్ని, సంస్కృతిని కాపాడుకున్నది ఆత్మగౌరవంతోనే. దేశభాషలందు తెలుగు లెస్స అని ఆయన ప్రకటించినప్పుడు అది కేవలం ఒక భాషాభిమానం కాదు, అది ఒక జాతి యొక్క ఆత్మగౌరవ ప్రకటన.అయితే, ఈనాటి ఆధునిక సమాజంలో ఆత్మగౌరవానికి సరికొత్త సవాళ్ళు ఎదురవుతున్నాయి. సోషల్ మీడియా యుగంలో కేవలం కొన్ని లైక్స్ కోసం, కొంతమంది ఫాలోవర్స్ కోసం మనం ఎంతకైనా దిగజారడానికి సిద్ధపడుతున్నాం. మన నిజమైన ఆత్మను దాచి, సమాజానికి నచ్చేలా నటిస్తున్నాం. ఇది ఒక రకమైన డిజిటల్ ఆత్మగౌరవ హరణం.అలాగే, కార్పొరేట్ సంస్కృతిలో ఉద్యోగులు తమ కెరీర్ ఎదుగుదల కోసం యజమానుల తప్పులను ప్రశ్నించడానికి భయపడుతున్నారు. రాజకీయ రంగంలోనైతే నాయకులు కేవలం ఓట్ల కోసం, పదవుల కోసం రాత్రికి రాత్రే తమ సిద్ధాంతాలను మార్చేస్తూ ఆత్మగౌరవ దివాళా తీస్తున్నారు. కుటుంబ వ్యవస్థలో కూడా ధనవంతుల ముందు మోకరిల్లడం, పేదలను తక్కువ చేసి చూడటం లాంటి ద్వంద్వ వైఖరి ఆత్మగౌరవం లేని మనస్తత్వానికి నిదర్శనం.ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం అంటే ఇతరులతో కఠినంగా ప్రవర్తించడం కాదు. అది ఒక గొప్ప అంతరంగిక శిక్షణ. మొదటిగా, ప్రతి మనిషికి స్వీయ జ్ఞానం ఉండాలి. నేను ఎవరు? నా అంతర్గత విలువలు ఏమిటి? నేను దేనికోసం జీవిస్తున్నాను? అని ప్రశ్నించుకోవాలి. ఈ స్వీయ జ్ఞానమే ఆత్మగౌరవానికి బలమైన పునాది.రెండవది, అన్యాయమైన విషయాలకు లేదు అని చెప్పే ధైర్యం అలవర్చుకోవాలి. నైతికంగా తప్పైన అభ్యర్థనకు మొహమాటం లేకుండా నిరాకరించడమే ఆత్మగౌరవానికి నిజమైన కవచం. మూడవది, మనసులో ఒకటి ఉంచుకుని బయటకు మరొకటి మాట్లాడటం ఆత్మగౌరవాన్ని నాశనం చేస్తుంది. మనం నిజంగా ఏమనుకుంటున్నామో అదే చెప్పే ధైర్యం దీనికి శ్వాస.మన తెలుగు సమాజం ఒకప్పుడు ఆత్మగౌరవ పోరాటాలకు పుట్టినిల్లుగా ఉండేది. తెలంగాణ ఉద్యమం అయినా, ఆంధ్ర ఉద్యమం అయినా ఆత్మగౌరవం కోసమే జరిగాయి. నేడు తల్లిదండ్రులు తమ పిల్లలకు కేవలం డబ్బు సంపాదించే చదువులు మాత్రమే కాకుండా, ఆత్మగౌరవంతో బతికే సంస్కారాన్ని నేర్పించాలి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నైతిక విలువలను, తప్పు చేసినప్పుడు ఒప్పుకునే నిజాన్ని బోధించాలి. నాయకులు సైతం ప్రజలకు కేవలం పథకాలు పంచడం కాకుండా, స్వాభిమానంతో బతికే వాతావరణాన్ని కల్పించాలి.ధనం పోతే మళ్ళీ సంపాదించవచ్చు, పదవి పోతే మళ్ళీ సాధించవచ్చు, కానీ ఒక్కసారి పోయిన ఆత్మగౌరవాన్ని తిరిగి సాధించడం సాధ్యం కాదు. ఈ భూమిపై మహానుభావులు గుర్తుండిపోయింది వారి సంపదతో కాదు, వారికున్న అచంచలమైన ఆత్మగౌరవంతోనే. నేను నా ఆత్మగౌరవాన్ని ఏ ప్రలోభాలకూ అమ్ముకోను అని మనకు మనమే ప్రతిజ్ఞ చేద్దాం. స్వాభిమానంతో జీవించేవాడు పేదవాడైనా సరే, నైతికంగా ఒక రాజు కంటే గొప్పవాడు. ఇదే నిజమైన మానవ విజయం, ఇదే మన తెలుగు జాతి గొప్ప సాంప్రదాయం మరియు జీవిత పరమార్థం.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## సీఎం పర్యటన నేపథ్యంలో నేతల ముందస్తు నిర్బంధం

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 28: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణం, మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్లకు తరలించారు.బీసీ జేఏసీ నాయకులను మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా, సీపీఎం నాయకులు వి. వెంకటేశ్వర్లు, ఎం. రవినాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, సాతినేని శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నాయకుడు ఎండి. షోయేబ్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీజేపీ నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, బంటు గిరి, మంద శివ, ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డి. సైదానాయక్, రమణనాయక్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులతో ప్రజా ఉద్యమాలను



అణచివేయలేరని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.అదుపులోకి తీసుకున్న వారిలో బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా కూడా ఉన్నారు.

## తిరుమలలో గర్భగుడి తలుపులు తెరిచాక... శ్రీవారి తొలి దర్శనం చేసుకునేది ఆయనే!

**తిరుమల శ్రీవారి తొలి దర్శన భాగ్యం ఓ సామాన్యుడిది**

**'సన్నిధి గొల్ల'గా పిలిచే యాదవ వంశీయుడికే ఈ గౌరవం**

**గర్భగుడిలో తొలి దీపం వెలిగించాకే ప్రారంభమయ్యే సుప్రభాత సేవ**

**స్వామివారే స్వయంగా ప్రసాదించిన వరంగా కొనసాగుతున్న సాంప్రదాయం**

కోట్లాది మంది ఆరాధించే తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రతిరోజూ ఉదయం తొలిసారిగా దర్శించుకునే భాగ్యం ఎవరికి దక్కుతుంది? ఆ గౌరవం ఏ వీఐపీకో, ఉన్నతాధికారికో, ప్రధాన అర్చకుడికో కాదు... యాదవ వంశానికి చెందిన ఓ సామాన్య భక్తుడికి లభిస్తుంది. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సాంప్రదాయంలో భాగంగా, ఆయన్ను 'సన్నిధి గొల్ల' అని గౌరవంగా పిలుస్తారు.ప్రతిరోజూ తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో శ్రీవారి ఆలయ తలుపులు తెరుస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు, పేష్కార్, జియ్యంగార్ స్వామి తమ దగ్గరున్న మూడు వేర్వేరు తాళాలతో గర్భగుడికి ముందుండే బంగారు వాకిలిని తెరుస్తారు. అయితే, వారెవరూ లోపలికి ప్రవేశించరు. వారి అనుమతితో మొదటగా 'సన్నిధి గొల్ల' గర్భగుడిలోకి అడుగుపెడతారు. చిమ్మ చీకటిలో ఉన్న స్వామివారి ముందు ఆయన దీపం వెలిగిస్తారు. ఆ తర్వాతే అర్చకులు లోపలికి వెళ్లి సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలుపుతారు.ఈ సాంప్రదాయం వెనుక బలమైన కారణం ఉంది. కలియుగంలో శ్రీవారు తిరుమల కొండపై వెలసినప్పుడు, ఆయన్ను తొలుత గుర్తించి సేవలు చేసింది ఓ యాదవ భక్తుడని పురాణాలు చెబుతున్నాయి. అతని నిష్కల్మష భక్తికి మెచ్చిన స్వామివారు... ప్రతిరోజూ తన తొలి దర్శనం చేసుకునే హక్కును అతని వంశీయులకు వరంగా ప్రసాదించారు. ఆ వరం కారణంగానే నేటికీ ఈ ఆచారం కొనసాగుతోంది.హోదా, అంతస్థులతో సంబంధం లేకుండా భక్తికే అగ్రపీఠం అని చాటిచెప్పే ఈ సాంప్రదాయం, తిరుమల క్షేత్రం యొక్క విశిష్టతను తెలియజేస్తుంది. సామాన్య భక్తుడికి లభించిన ఈ అపురూప గౌరవం, శ్రీవారికి భక్తుల పట్ల ఉన్న అపారమైన ప్రేమకు నిదర్శనంగా నిలుస్తోంది.

# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

## . రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన

## కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 28, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం ఏడో వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, కాలనీవాసులు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు...

### కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కరిమి కొండ స్వప్న అశోక్



**చౌటుప్పల్, జూన్ 28, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కరిమి కొండ స్వప్న అశోక్ చిన్నారులకు పోలియో చుక్కలు తమ చేతుల మీదుగా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మూలల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరిమి కొండ అశోక్, ఏఎన్ఎం శ్రీదేవి, పావని, సుజాత, ఆశ వర్కర్ రాణి, సునీత, బడుగు కైలాసం, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను సన్మానించిన వై.శ్రీధర్



గండిపేట(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇన్‌చార్జీ వై.శ్రీధర్ ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రేటర్ హైదరాబాద్ సంబంధించిన 300 డివిజన్ బూత్ అధ్యక్షులు బిఎల్ఏ2ల సమావేశం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో కార్యకర్తలు కష్టపడి పని చేసి గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు.



## పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలిద్దాం..

### ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి:

### సర్పంచ్ మందుల నాగయ్య

**గుడిబండ, జూన్ 28: క్రైమ్ మిర్రర్ :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ ఆరోగ్య శాఖ అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, వార్డు సభ్యుడు ఖాజా, డాక్టర్ నాగూర్ బీ, ఏఎన్ఎం చంద్రకళ, ఇందిరా, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు

### బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య




**కోదాడ జూన్ 28 క్రైమ్ మిర్రర్:** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో వెనీజుల, ఆఫ్ఘనిస్తాన్ భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ భూకంపాలు లక్షల మంది మరణించారని అనేకమంది శిథిలాలలో చిక్కుకొని ఉన్నారని రోడ్లమీద సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు ఇలాంటివారి సహాయం కొరకు దేవుడు వీరి కుటుంబాలను ఆదరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల మాజీ ఎంపీపీ శ్రీమతి యాతాకుల జ్యోతి మధుబాబు మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటిపాక జానకి ఎసయ్య కోటయ్య, జాన్ జగ్గు నాయక్ మోజస్ రాంబాబు స్రవంతి గురునాథ్ మేరమ్మ జ్యోతి స్టీఫెన్ కోటేశ్వరి నిర్మల అరుణ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) నాదర్గుల్ గవర్నమెంట్ హై స్కూల్ లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ?ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యులు మరియు సిబ్బంది కూడా పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 29-6-2026

# పిల్లుట్లలో డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

## అంబేడ్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ




నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 28: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా. దామోదర్ రాజనర్సింహ ఆదివారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పిల్లుట్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడం ఆనందదాయకమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీకగా, సామాజిక న్యాయానికి చిహ్నంగా, ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా, ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.అంబేద్కర్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని, విద్యతో ప్రపంచస్థాయి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. "పుట్టుక మన చేతిలో ఉండదు... కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుంది" అనే ఆయన సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చెప్పారు. అంబేద్కర్ బహుభాషావేత్తగా, ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రం, చరిత్ర తదితర రంగాల్లో విశేష పాండిత్యం సంపాదించారని మంత్రి తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని, అంటరానితనాన్ని వ్యతిరేకించి సమాన హక్కుల కోసం ఉద్యమించారని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం రూపకల్పన ద్వారా ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవితం అందించినందుకే అంబేద్కర్‌ను భారత ప్రజాస్వామ్య శిల్పిగా గౌరవిస్తామని అన్నారు. బాబాసాహెబ్ చూపిన సామాజిక న్యాయ మార్గంలో అందరూ కలిసి ముందుకు సాగాలని, యువత అంబేద్కర్ జీవితాన్ని అధ్యయనం చేసి రాజ్యాంగాన్ని తెలుసుకుని విద్యను ఆయుధంగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్‌చార్జి రాజిరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ...


### గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

### ఆరాధ్య హోటల్ ప్రారంభం

### 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్



**చౌటుప్పల్, జూన్ 28, క్రైమ్ మిర్రర్:** ఆహార పదార్థాల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య హోటల్ ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల వాణి విప్లవ కుమార్ మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. హోటల్ యజమాని సతీష్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హోటల్ యజమాని సతీష్ స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణీ విప్లవ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్లు ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కొయ్యడ శేఖర్ గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్కాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు



**చౌటుప్పల్,జూన్ 28, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి 15-06-2026 నాటికి కొత్త పట్టాదార్ పాస్‌బుక్ పొంది డిజిటల్ సంతకం కలిగి ఉన్న రైతులు ప్రతి ఒక్కరు రైతు భరోసా కోసం దరఖాస్తు తప్పనిసరి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు చేసుకోవలసిన వారు తమ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు . జూలై 7 లోపు చివరి తేదీ ఉన్నదని తెలిపారు. రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు

1భూమి పట్టా పాస్‌బుక్ జిరాక్స్ 2.ఆధార్ కార్డు జిరాక్స్ 3.బ్యాంకు ఖాతా జిరాక్స్ 4.రైతు భరోసా దరఖాస్తు ఫారం నింపి అవసరమైన పత్రాలను ఏ.ఈ.ఓ లకు ఇవ్వాలన్నారు.అలాగే ఇది వరకు దరఖాస్తు చేసుకోని రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆదివారం పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# మీ నమ్మకమే మా బలం:అంజనిపుత్ర రియల్ ఎస్టేట్

### సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలు నమ్మవద్దు



**మందమర్రి జూన్ 28 క్రైమ్ మిర్రర్:** అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు నకిలీ పీడీఎఫ్‌లు రూపొందించి వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారం నిర్వహిస్తున్నట్లు సమస్థ యజమాన్యం తెలిపారు.ఈ వ్యవహారానికి సంబంధించి దుష్ప్రచారం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించినట్లు యాజమాన్యం వెల్లడించింది. డిజిటల్ తెరల వెనుక దాక్కొని సంస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిని చట్టం ముందు నిలబెడతామని తెలిపారు.ఫేక్ వార్తలను సృష్టించడం మాత్రమే కాకుండా వాటిని ఇతరులకు పంపించడం, షేర్ చేయడం కూడా నేరమేనని అన్నారు. సంస్థ పేరు, ప్రతిష్టకు నష్టం కలిగించేలా వ్యవహరించిన వారిపై కోట్లాది రూపాయల పరువు నష్టం దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దుష్ప్రచారానికి పాల్పడిన వ్యక్తులు వారికి సహకరించిన వారు ప్రచారంలో భాగమైన సోషల్ మీడియా ఖాతాల వివరాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు.అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ పారదర్శకత, నమ్మకం, వినియోగదారుల విశ్వాసంతో ముందుకు సాగుతున్న సంస్థ అని తెలిపారు. సంస్థ అభివృద్ధిని అడ్డుకునేందుకు జరుగుతున్న కుట్రలను ప్రజలు నమ్మవద్దని మీ నమ్మకమే మా బలం అని ఆ నమ్మకానికి ఎలాంటి ధోకా లేదని తెలిపారు. తప్పుడు ప్రచారాలకు మోసపోవద్దని అసత్యాలను ప్రచారం చేసిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.



# చిన్నారులకు తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలి

### తూప్రాన్ పేట గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం

**చౌటుప్పల్,జూన్ 28, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముద్దం రమేష్, గ్రామ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్, వార్డు సభ్యులు బక్కతట్ల శ్రీకాంత్, ఏఎన్ఎం సునీత, ఎంపీహెచ్ఏ ప్రవీణ్ రెడ్డి, ఆశ వర్కర్ రేణుక, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రమీల,గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, అల్లందేవిచెరువు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నిరోధక చుక్కలను వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యత అని పేర్కొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత స్వామి యాదవ్, డాక్టర్ శారద, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్ లావణ్య ,గుత్త రాణమ్మ ,గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను సన్మానించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అందరు కలిసి శ్రమిద్దామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ హజరైయ్యారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ల సమక్షంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జిల్లా కార్యాలయం ప్రారంభానికి రావడం చాలా సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం వివిధ జిల్లాలలో నూతనంగా భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ రాష్ట్ర సంస్థాగత నిర్మాణానికి కేంద్ర నాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని, ఈ పర్యటనతో కార్యకర్తల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. మరింత ఉత్సాహంతో కార్యకర్తలు,నాయకులు పని చేసి తెలంగాణలో ఖచ్చితంగా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాట్లు అన్ని విభాగాలుగా కృషి చేసి సభను విజయవంతం చేసినందుకు నాయకులు, కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు.

# క్రైమ్ మిర్రర్ ప్రచురణతో కదిలిన యంత్రాంగం..!!

## సర్వే నంబర్ 129లో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు

## క్రైమ్ మిర్రర్ కథనం కి స్పందించిన రెవెన్యూ అధికారులు

## నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** కాళేశ్వరం శివారులోని సర్వే నంబర్ 129లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణల నేపథ్యంలో 'క్రైమ్ మిర్రర్' కథనం కి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఇటీవల ఈ అంశం క్రైమ్ మిర్రర్ దినపత్రికలో వెలుగులోకి రావడంతో సంబంధిత శాఖ అధికారులు ప్రాథమిక స్థాయిలో పరిశీలనలు చేపట్టి, భూమి యాజమాన్యం, హద్దులు, ఆక్రమణలపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారుల సమాచారం ప్రకారం, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలుస్తోంది. భూమికి సంబంధించిన పాత రికార్డులు, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్, రెవెన్యూ పత్రాలు, సర్వే వివరాలను పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఇక గ్రామస్తులు మాత్రం ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, ఎవరైనా ప్రభావశీలులు లేదా వ్యక్తులు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్థానిక ప్రజల ప్రకారం, ప్రభుత్వ భూమిలో తాత్కాలిక షెడ్లు, కంచెలు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి భూమి స్వరూపాన్ని ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావద్దని, అన్ని కోణాల్లో పరిశీలన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సంయుక్త సర్వే నిర్వహించి భూమి హద్దులను ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఈ అంశం ప్రస్తుతం కాళేశ్వరం ప్రాంతంలో చర్చనీయాంశంగా మారగా, విచారణ నివేదిక వెలువడిన తర్వాతే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



### కాళేశ్వరంలో 'ప్రభుత్వ భూమి' కబ్జా..?

- సర్వే నంబర్ 129లో ఆక్రమణలపై తీవ్ర ఆరోపణలు
- సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** కాళేశ్వరం శివారులోని సర్వే నంబర్ 129కు చెందిన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా జోక్యం చేసుకుంటూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు క్రమంగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి భూమి హద్దులను నిర్ధారించాలని కోరుతున్నారు. ఆక్రమణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని,

# మంచిర్యాల జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

## 5 ఏళ్లలోపు పిల్లలు 76,367 మందికి పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం

## తొలిసారిగా ఆన్లైన్లో పల్స్ పోలియో వివరాల నమోదు

## 459 కేంద్రాలు, 1836 మంది సిబ్బందితో పకడ్బందీ ఏర్పాట్లు





**మంచిర్యాల జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని నవజాత శిశువులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ రమ్య, స్థానిక కార్పొరేటర్లు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ,ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు వయసున్న 76,367 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా ప్రజలందరికీ అత్యుత్తమ ప్రభుత్వ వైద్య సదుపాయాలు కల్పించడంలో తాము ముందుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి, జిల్లా వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, కేంద్ర మందుల నిల్వ గిడ్డంగులు,అత్యవసర వైద్య చికిత్స ఆసుపత్రులలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఈ కార్యక్రమ నిర్వహణ తీరును వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా 459 కేంద్రాల ద్వారా 5 సంవత్సరాల లోపు ఉన్న 76,367 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1,836 మంది వైద్యులు, వైద్య సిబ్బంది,ఆశా ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేవలందిస్తున్నారని, మారుమూల ప్రాంతాల కోసం 70 ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని వివరించారు. అంతేకాకుండా, మొట్టమొదటిసారిగా ప్రతి పర్యవేక్షకుడు, వైద్యాధికారి తమ పరిధిలోని పల్స్ పోలియో వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసే ప్రక్రియను చేపట్టారని పేర్కొన్నారు.జిల్లాలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయి పర్యవేక్షకులు శ్రవణ్ రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, కార్యక్రమ అధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ అరుణ శ్రీ, డాక్టర్ అశోక్, డాక్టర్ సతీష్, నివాస వైద్యాధికారి (ఆర్.ఎమ్.ఓ) డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే జిల్లా పల్స్ పోలియో జిల్లా బృందం సభ్యులు కాకిరాల వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. పద్మ, చారి, అఖిల్ పాషా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, రషీద్, ముఖ్య ఆరోగ్య అధికారులు నాందేవ్, పుట్ట సత్తయ్య, శ్రీనివాస్, జిల్లా పరిపాలనా అధికారి ప్రశాంతి మరియు మాతా శిశు సంరక్షణ కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో సైతం ఆశా,ఆరోగ్య కార్యకర్తల ద్వారా పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మార్కండేయనగర్‌లో ఎన్యూమరేషన్ ఫామ్‌ల పంపిణీ



**గండిపేట(క్రైం మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ గణేష్ మండలం వద్ద ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. బిఎల్‌వోలు నాగమణి, హేమలతల ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమలో మార్కండేయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడం రమేష్, సత్యసాయి పోదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్‌కుమార్, కాలనీ వాసులు మామిడిశెట్టి శ్రీనివాస యాదగిరి, భాస్కర్, ఈస్నాగారి సాయి, బానవోల శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ -- ఏఐటీయూసీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



గండిపేట(క్రైం మిర్రర్): బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లొల్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో శంషాబాద్ 119వ డివిజన్ అధ్యక్షులు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీపీఐ , ఏఐటీయూసీకి చెందిన పలువురు ప్రముఖ కార్మిక నాయకులు, బీఆర్ఎస్ పార్టీలో ఘనంగా చేరారు. అన్నెపు ప్రభు ముదిరాజ్ (సీపీఐ--ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు), అరుణ్ ముదిరాజ్ (ఆనంద్ గ్రూప్ సీఈవో), బి. లింగం యాదవ్ (సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు), చాంద్ పాషా (ఫాల్స్ సీలింగ్ యూనియన్ అధ్యక్షులు), శ్రీనివాస్ చారి, శ్రీధర్, దేవేందర్ నాయక్, సతీష్ ముదిరాజ్, రాజు గౌడ్, లోకేష్ నాయక్ (బంజారా మేస్త్రి యూనియన్ అధ్యక్షులు), మనీష్ పటేల్ (ఇండస్ట్రీస్ లేబర్ యూనియన్ నాయకుడు) పాటు పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మిక సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పట్లొల్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే పట్లొల్ల కార్తీక్ రెడ్డి గారి నాయకత్వంపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 118 , 119 డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ, పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి పరందాములు , బైరమోని మల్లేష్, చరణ్, కృష్ణ రెడ్డి, రాచమల్ల రమేష్, మురళి గౌడ్, మంచర్ల హరికృష్ణ, మాడపాటి నరేందర్, యూత్ అధ్యక్షులు జి.వి. పవిత్ర సాగర్,శివ గౌడ్ , దీపక్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ గణేష్‌నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని, పోలియో మహమ్మారి లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్, టి.ప్రేమ్‌గౌడ్, బాస శ్రీనివాస్ నేత, అర్థం లక్ష్మయ్య గుప్తా, పులిజాల వివేక్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి , వెంకటేష్‌గౌడ్, అశోక్, గోవింద్, ఏసు, రాములు, రామకృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు, అసమర్థ కాంగ్రెస్ నాయకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి హాజరై బాబుల్‌రెడ్డినగర్‌కు చెందిన బన్నె శ్రీనివాస్(ఉప్పల్ శ్రీను)కి కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ అసలు ప్రభుత్వ అధికారులకు గానీ అసమర్థ కాంగ్రెస్ నాయకులు సివరేజ్ పైప్‌లైన్ ఎక్కడ వెయ్యాలో ఎక్కడ వేయకూడదు తెలియక లక్షలాధి రూపాయల ప్రజాధనాన్ని మురికి పాలు చేస్తున్నారన్నారు. బాబుల్‌రెడ్డినగర్ కాలనీలో కింద వాటర్ పైప్‌లైన్ ఉన్న దాన్ని తెలిసి కూడా సివరేజ్ లైన్ గురించి తొవ్విన స్థానంలోనే మళ్లీ రెడిమిక్స్ కాంక్రీట్ నింపి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ఉన్నారన్నారు. పోచమ్మ గుడి వీధిలో ఎప్పుడు వర్షం వచ్చినా మోరి నిండి 24 గంటలు ఎప్పుడు కృష్ణ గోదావరి నదులు పారినట్లు మురికినీరు పారుతూనే ఉంటుందన్నారు. అలాంటి వీధిలో బాగు చేయడం మరిచి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. కాటేదాన్ డివిజన్‌లో వర్షాకాలంలో ఎక్కడ చూసినా నోరు తెరుచుకుని ప్రమాదకరంగా ఉన్న మూతలేని మ్యాన్‌హోల్స్ ఉన్నాయన్నారు. వారికి మరమ్మతలు సైతం చేయడం లేదన్నారు. నాయకులని ఎన్నుకోవడం మన కర్మ అని స్థానిక నాయకులపై మండిపడ్డారు. ఇతర పార్టీ నాయకులను బెదిరించి లోంగదీసుకోవడం కంటే అభివృద్ధి పరిచాల్సిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, నర్సాబాయికుంట అభివృద్ధి పేరుమీద వచ్చిన నిధులు పందికొక్కుల మెక్కి ఇప్పుడు బాబుల్‌రెడ్డినగర్ పోచమ్మ గుడి వీధిలో బాగు చేయడం మరిచి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బాబుల్‌రెడ్డినగర్ పోచమ్మ వీధిలో ప్రజలు పడుతున్న బాధను గుర్తించి అక్కడ జరగాల్సిన సమస్యపై దృష్టిపెట్టి అక్కడున్న పేద ప్రజలకు మురికి నీటి వరద రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి, రమేష్‌ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, లక్ష్మీరాజ్,నోముల రాముయాదవ్, యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేంద్రయాదవ్, రాజేష్‌యాదవ్, ఆర్.కుమార్, కొంపల్లి జగదీష్ నేత, కార్తీక్, బొంబాయి రవి, నరేష్, వెంకటరమణ, సుగుణమ్మ, ప్రసన్న, పద్మ, పుష్ప, భాగ్యమ్మ, బాలరాజుయాదవ్, యాదగిరి భాస్కర్ నేత, ఆనంద్, మోహన్, రామస్వామి, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, నాని, అనిల్, సింహాచలం, నవీన్, సంతు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హిమాయత్ సాగర్ ఫ్లడ్ గేట్ ఎత్తివేత

## ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంట జలాశయాలకు వరద నీరు పోటెత్తుతోంది. క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో హిమాయత్ సాగర్ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లోలు (వరద నీరు) గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో జలాశయం నీటి మట్టాన్ని నియంత్రించేందుకు ఆదివారం సాయంత్రం అధికారులు హిమాయత్ సాగర్ ఫ్లడ్ గేట్లను ఎత్తారు. ఈ గేట్ల ఎత్తివేత కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జలమండలి అధికారులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, హిమాయత్ సాగర్ ఒక ఫ్లడ్ గేటును సుమారు ఒక అడుగు మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రారంభ దశలో సుమారు 1,000 క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి వదిలినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, హైదరాబాద్--రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగం, హైడ్రా , జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రిజర్వాయర్‌కు వరద ప్రవాహాన్ని బట్టి మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున, మూసీ పరివాహక ప్రాంతాలు మరియు దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నదీ తీర ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు....

# మణికొండలో ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు



గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ డివిజన్ 127లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 135వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బూత్ నెంబర్ 59లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెలలో యోగా డే నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే మన భారత దేశంలో మన పరిజ్ఞానంతోని విమానాలను తయారు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అలాగే యువత ఏఐ టెక్నాలజీని మంచి పనులకు ఉపయోగించుకోనే అలవాటు చేసుకోవాలని కోరారు. మూడు నౌకలని దేశ రక్షణ కోసం సముద్రంలో ప్రవేశించామన్నారు. కొత్తవి గణపతి పండుగలలో మట్టి వినాయకునితో చేసిన విగ్రహాలను ప్రోత్సహించాలని యువతను కోరారు. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, మణికొండ డివిజన్ జనరల్ సెక్రటరీ జి.వినోద్, వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి, రఘు, సతీష్, రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం : డాక్టర్ కళ్యాణి

## అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభోత్సవం

## డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు

## ప్రత్యేక బూత్‌లు, ఇంటింటి సర్వేతో ఆరోగ్య శాఖ చర్యలు





డాక్టర్ కళ్యాణి, అంబట్ పల్లి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** దేశాన్ని పోలియో రహితంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం మహాదేవపూర్ మండలంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ, పోలియో వ్యాధి చిన్నారుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి అని తెలిపారు. ఒకప్పుడు దేశంలో వేలాది మంది పిల్లలు పోలియో బారిన పడగా, ప్రభుత్వాల నిరంతర కృషి, ప్రజల సహకారంతో ప్రస్తుతం దేశం పోలియో రహిత హోదాను సాధించిందన్నారు. అయితే పోలియో వైరస్ పూర్తిగా అంతరించిపోలేదని, అప్రమత్తత తప్పనిసరి అని పేర్కొన్నారు. పోలియో నివారణలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని, ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. పిల్లలకు గతంలో ఎన్ని సార్లు పోలియో చుక్కలు వేసినా, ఈ ప్రత్యేక కార్యక్రమంలో మళ్లీ వేయించడం ద్వారా రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందని వివరించారు. మండల వ్యాప్తంగా ప్రత్యేక పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సమన్వయంతో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. పోలియో చుక్కలు వేయించని చిన్నారులు ఎవరూ మిగలకుండా ఇంటింటికీ వెళ్లి గుర్తించి చుక్కలు వేయించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు వైద్య సిబ్బంది కృషి చేస్తున్నారని, తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నస్పూర్‌లో ఘనంగా 'బాలసదనం' ప్రారంభం

## రూ. 1.34 కోట్ల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం

## 60 మంది పిల్లలకు సకల వసతులతో సురక్షిత ఆశ్రయం

## ప్రారంభించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 'బాలసదనం' భవనాన్ని ఆదివారం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఘనంగా ప్రారంభించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి వారు రిబ్బన్ కట్ చేసి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడిచే 'మిషన్ వాత్సల్య' పథకం కింద రూ. 1 కోటి 34 లక్షల 93 వేల వ్యయంతో ఈ బాలసదనం భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలోనే పనులన్నీ పూర్తి చేసి, దీనిని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. "ఈ బాలసదనంలో 60 మంది పిల్లలకు అవసరమైన వసతి గదులు, భోజనం, ఫర్నిచర్, మూత్రశాలలు మరియు ఇతర సౌకర్యాలను కల్పించాం. భద్రత కోసం వాచ్‌మెన్, భోజనాల కోసం వంట మనిషితో పాటు అవసరమైన సిబ్బందిని నియమించాం." అని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ ఆశ్రయం పొందే అర్హులైన బాలికలను 'కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల కు పంపించి నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పారు. బాల్యవివాహాల బాధితులు, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరమున్న పిల్లలకు ఇది సురక్షిత ఆశ్రయంగా నిలుస్తుందని.. ఇక్కడ వారికి వసతితో పాటు సంరక్షణ, వైద్య సేవలు, కౌన్సిలింగ్, పునరావాస సేవలు కూడా అందిస్తామని కలెక్టర్ వివరించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... అనాథలు, నిరుపేద పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ బాలసదనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఎల్లప్పుడూ అవసరమైన వసతులు కల్పిస్తూ, వారి పోషణను నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బాలికల రక్షణకు, వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అందరి సమిష్టి కృషితోనే మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి అధికారులు, బాలసదనం నిర్వాహకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నవారు మల్లారెడ్డి కి అభినందనలు తెలిపిన కాలనీవాసులు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్ అమరావతి కాలనీ, షిరిడి నగర్ కాలనీ, న్యూ మధురాపుర కాలనీ, సిఎంఆర్ కాలనీల మధ్యలో ఖాళీగా ఉన్న స్థలంలో పేరుకుపోయిన చెత్త చెదారంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని అధికారుల దృష్టికి నవారు మల్లారెడ్డి తీసుకెళ్లగా అధికారులు ఆదివారం నాడు జెసిబి ట్రాక్టర్లతో ఆ స్థలాన్ని శుభ్రపరచడం చేశారు. ఈ విషయంపై కాలనీవాసులు మాట్లాడుతూ ఈ ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్త చెదారంతో పాముల, దోమల బెడద ఎక్కువగా ఉండేదని, ఈ విషయాన్ని నవారు మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ ఖాళీ స్థలం శుభ్రపరచడంపై కాలనీవాసులు నవార్ మల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# కార్మికులంతో లేబర్‌కార్డులు కలిగి ఉండాలి



గండిపేట(క్రైం మిర్రర్): సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అప్లై చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి, సిపిఐ రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జె ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె విజయ్, ఆనంద్ గౌడ్, ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం అధ్యక్షులు ఎండి సలీం, సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్, శ్రీరాములు, గంగారం, దర్శనాల శ్రీనివాస్, ప్రభాకర్, మణెమ్మ మధు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డా, హైదర్గూడా లేబర్ అడ్డా, చింతల్ మెట్ లేబర్ అడ్డా, బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ , బిఓసి తరఫున 50 మందికి లేబర్ కార్డులు అప్లై చేయడం జరిగింది.

# ఎంబీబీఎస్ విద్యార్థికి ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చేయూత



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని పట్టిపల్లి గ్రామానికి చెందిన డెంకని ఈశ్వర్ సాయి, నీట్‌లో 416 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3558 ర్యాంకుతో, కొమరంభీం ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. వ్యవసాయ కూలీలైన జానయ్య, ఈశ్వరమ్మ దంపతుల కుమారుడైన ఈశ్వర్ సాయి, చిన్ననాటి నుంచి కష్టపడి చదివి డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాడు. అయితే ఎంబీబీఎస్ చదువుకు అవసరమైన ఫీజులు, పుస్తకాలు, హాస్టల్ ఖర్చుల భారం మోయలేక ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించారు. విద్యాదానమే మహాదానమని నమ్మే భాస్కర్, ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తారు. ఆయన ఆదేశాల మేరకు సోదరుడు అశోక్ ఆదివారం వట్టిపల్లి గ్రామానికి వెళ్లి ఈశ్వర్ సాయికి 50 వేల రూపాయల నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..పేద విద్యార్థులను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈశ్వర్ సాయి లాంటి గ్రామీణ ప్రతిభ రేపటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా విద్య, వైద్య రంగాల్లో చేస్తున్న సేవలు అమోఘం. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వైద్య శిబిరాల ద్వారా వందలాది కుటుంబాలకు వెలుగు నింపిన భాస్కర్ నిబద్ధత, సేవా నిరతి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. కేవలం ఆర్థిక సాయంతో ఆగకుండా విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం భాస్కర్ ప్రత్యేకత. సకాలంలో ఆదుకున్న భాస్కర్‌కు ఈశ్వర్ సాయి తల్లిదండ్రులు జానయ్య, ఈశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి గ్రామ సర్పంచ్ శిరసవాడ బిక్షమయ్య, వార్డు మెంబర్లు ముత్యాలు, లింగస్వామి, నాయకులు పగడాల రఘు, వట్టికోటి శేఖర్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మార్కండేయ నగర్‌లో పల్స్ పోలియో రోగనిరోధక కార్యక్రమం

### ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరి పోలియో టీకా పంపిణీ

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ బస్తీ దౌఖానాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీడెం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, కాలనీవాసులు మామిడి శెట్టి శ్రీనివాస్, యాదగిరి భాస్కర్, ఆశా వర్కర్లు మంగ, అంగన్వాడి టీచర్లు మాధవి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, "రెండు చుక్కలు -- నిండు జీవితానికి" అనే నినాదంతో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని సూచించారు.

## పోలియో మహమ్మారిని తరిమికోడదాం



నర్కూడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ పూర్తి సహకారం అందించాలని నర్కూడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. నర్కూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కల ముందులు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు పర్వతంవెంకటయ్య, సి.హెచ్.రాజు, లింగం, నవీన్, బూరకుంట నగేష్, కె.గణేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి అంగన్వాడీలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి అంగన్వాడి సెంటర్లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించారు. అలాగే అశోక్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, అంగన్వాడీ టీచర్ రాణి, అన్నపూర్ణ, ఆశ వర్కర్ శంకరమ్మ కూడా పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ప్రజల్లో పోలియో నివారణపై అవగాహన కల్పిస్తూ, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చుక్కలు వేయించాలని అధికారులు సూచించారు.



## గంధంగూడలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ శిబిరం



**గండిపేట(క్రైం మిర్రర్):** గంధంగూడలో ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ శిభిరాన్ని నిర్వహించారు. బతుకమ్మ కుంట(స్ట్రీట్--1, కేకేనగర్--1)లో కేకేనగర్ రెసిడెంట్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక హెల్ప్ డెస్క్--ఒరిజినల్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గంధంగూడ పోలింగ్ స్టేషన్ పరిధిలోని 127 నుంచి 135 వరకు బూత్‌స్తాయి అధికారులు, ఎమ్మార్వో కార్యాలయ ఇన్‌చార్జీ అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తూ ఫారాలను పంపిణి చేశారు. ఓటర్లకు, బిఎల్‌వోలకు ఫారాల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా అసోసియేషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ శిభిరంలో దాదాపు 200 మంది ఓటర్లు పాల్గొని ఎన్యూమరేషన్ ఫారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వినయ్‌రెడ్డి, నాయకులు రావులకోళ్ల నాగరాజు, అంకం శ్రీనివాస్ నేత, డప్పు నవీన్, ఓటర్లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్ లో జరిగిన అక్రమాల పై నోరుమెదపని గిరిజన సొసైటీ....

### అక్రమాలు చేసిన వారికే మరల ఇసుక ర్యాంప్ నిర్వహణ???

### తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తి కనుసన్నల్లో గిరిజన సోసైటీలు..

### హ్యూమన్ రైట్ ఏపీ లీగల్ సెల్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది అవులూరి. సత్యనారాయణ



**ఎటపాక, జూన్ 28 (క్రైమ్ మిర్రర్ ):** పోలవరం జిల్లా,ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ లోని ఇసుక స్టాక్ పాయింట్ వన్ లో ఇటీవల మైనింగ్ అధికారులు చేపట్టిన విచారణలో స్టాక్ -1 పాయింట్ లో జరిగిన అక్రమాలపై ఇసుక గుండాల పంచాయతీ గిరిజన సొసైటీ నోరు మెదపకపోవడం ఆశ్చర్యానికి తావిస్తోంది. విహారి ట్రాన్స్ పోర్ట్ కంపెనీ సుమారుగా 5000 క్యూబిక్ మీటర్లు రూ. 50 లక్షలు అక్రమాలు జరిగాయని మైనింగ్ అధికారులు తేల్చారని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ అన్నారు . ఇంత జరుగుతున్నా గిరిజన సొసైటీ వారు మాత్రం ఖండించకపోవడం ఆశ్చర్యానికి తావిస్తుంది. అలానే ఈ సంవత్సరం కూడా గుండాల ఇసుక ర్యాంప్ నిర్వహణ బాధ్యతలు మళ్లీ గత సంవత్సరం నడిపిన వారికి కట్టబట్టడానికి గిరిజన సొసైటీ వారు ప్రయత్నాలు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది.ఇసుక ర్యాంప్ జరుగుతున్న అవకతవకలు పై ఉన్నత అధికారులు విచారణ పూర్తి కాకముందే కొంతమంది వ్యక్తుల కన్ను గుండాల ఇసుక ర్యాంప్ పై పడింది. గుండాల నుండి తెలంగాణా ప్రాంతానికి ఇసుక రవాణా చేయాలనీ ఉద్దేశ్యంతో గుండాల ఇసుక ర్యాంప్ పై కన్నేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలనీ మంచి ఉద్దేశ్యంతో ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశ పెట్టారు. తక్కువ ధరకే ఇసుకను సరఫరా చేసినను ప్రభుత్వ ఆశయాలను గండి కొట్టడానికి కొంతమంది ఇసుక రాబందులు ఏజెన్సీ లో వాలిపోతున్నారు.కానీ మైనింగ్ అధికారులు క్షేత్ర స్థాయికి వచ్చి నిజాన్ని నిగ్గు తేల్చి 5000క్యూబిక్ ఇసుక అక్రమం జరిగిందని,కానీ ఈ అక్రమ ఇసుక రవాణా కు పాల్పడిన వ్యక్తులు పై సీ బి ఐ విచారణ చేపిస్తే ఇసుక అక్రమ సరఫరా చేసిన వారికి దీనికి సహాయం సహకారం అందించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుకోవాలని సత్యనారాయణ ఆరోపించారు.ఏజెన్సీ లో పేసా చట్టాన్ని అలాగే 1/70యాక్ట్ కూడ పగడబందిగా అమలు చేస్తూ ఇసుక ర్యాంప్ నిర్వహణ భాద్యత ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో గిరిజన సోసైటీలకు అప్పగిస్తే గిరిజనల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది.

## రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగీర్ నుంచి భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాల విస్తరణకు, ప్రజలతో మరింత సమన్వయం పెంపొందించేందుకు ఉపయోగప డుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు





## యువతను దేశభక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**చౌటుప్పల్,జూన్ 28, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చౌటుప్పల ఖండ ఆధ్వర్యంలో"యువ సాంఘిఖ్"కార్యక్రమమును ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్యవక్తగా నల్లగొండ విభాగ్ సహ ప్రచారక్ మెంత మధుజీ విచ్చేసి మాట్లాడుతూ...భారతదేశ పునః వైభవ స్థితికి తీసుకొని రావడానికి యువకులే కీలకమని అన్నారు. యువతను దేశభక్తులుగా తీర్చిదడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల ఖండ కార్యవాహ బడుగు శ్రీరాములు సారథ్యం వహించాగా, ఈ కార్యక్రమంలో చౌటుప్పల, సంస్థాన్ నారాయణపూర్ మండల యువకులు, ఏలే సుభాష్ చంద్రబోస్, మాతంగి రేణు కుమార్, మోదుగ కమలాకర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాసులు, చిట్యాల నరేష్, పోలోజు శ్రీనివాస్ చారి, డాక్టర్ వేముల నరసింహ, కర్నాటి శ్యాంప్రసాద్, ఏ.మహిపాల్ రెడ్డి,బోయ ధర్మసాయి, బి సాయి కిరణ్, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో ముగిసిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవం



**గండిపేట(క్రైం మిర్రర్):** కిస్మత్‌పూర్‌లోన ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం కార్యక్రమం గత మూడు రోజులుగా మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరి రోజు ఆదివారం చండీహోమం, కుంకుమార్చన, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, పిఏఎసిఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు పాపయ్యయాదవ్, మాధవరెడ్డి, జగదీష్‌రెడ్డి, భీమార్జున్‌రెడ్డి, అర్జున్‌గౌడ్, సుమన్ గౌడ్, హరీష్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ పరిధిలోని జీహెచ్ఎంసీ 121, 122, 123 డివిజన్లలో నేడు (జూన్ 28 ఆదివారం) పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో నివారణ కోసం రెండు చుక్కల మందు తప్పనిసరిగా అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు: ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

### మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సందర్శించారు .ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారుల భవిష్యత్తును సురక్షితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ వారి ఇంట్లోని చిన్నారులకు బాధ్యతగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం, వైకల్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, శ్రీనివాస్,బాబు రావు, వేణు,తుకారాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు...5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

## బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్):** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శఅశ్వంత్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "0–5 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ రెండు చుక్కలు వేయించాలి. పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత. తల్లిదండ్రులు వెంటనే దగ్గరలోని బూత్‌కు వచ్చి చుక్కలు వేయించాలి" అని పిలుపునిచ్చారు. వారు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, నాయకులు రమేష్, రాజేందర్, భద్రయ్య రామచందర్, సాయి, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాధవి నగర్‌లో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, అవగాహన కార్యక్రమం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని మాధవి నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ మరియు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొని ప్రజలకు ఫారమ్‌లను నింపే విధానం, అవసరమైన వివరాలు, సమర్పించాల్సిన పత్రాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, బీఎల్ఏలు, పార్టీ నాయకులు పాల్గొని ప్రజలకు సహకారం అందించారు. సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో మాధవి నగర్ కాలనీకి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్యుమరేషన్ ఫారమ్‌లను స్వీకరించి అవసరమైన సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాముడు యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అవసరమైన సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ సభ్యులు, అధికారులు, బీఎల్ఏలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### సమాజ రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** యువతను మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఆదివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి ధర్మ రక్షణ సేవ అధ్యక్షుడు కర్రా వేణుగోపాల్ ఆధ్వర్యంలో "మత్తుపదార్థాలకు నో చెప్పండి" అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్--1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ రోడ్డు నంబర్--5 వరకు సాగింది. యువత, సామాజిక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తుపదార్థాల వ్యతిరేక నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. నేటి యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత స్వయంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా, వాటి నిర్మూలనలో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుని, చట్టపరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతను రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు.

**తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం**

యువతను సరైన మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని ప్రేమ కుమార్ పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి ఉంచుతూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు. ఇంటి నుంచే మంచి విలువలు పెంపొందితేనే సమాజంలో మత్తుపదార్థాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. వైద్యులు, సామాజిక ప్రముఖుల అవగాహన సందేశాలు ఈ కార్యక్రమంలో యోగేష్ ప్రభు, డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ రమేష్, నాగేశ్వర్ గుప్తా, జి. ప్రసాద్, అనిత గాలి తదితరులు పాల్గొని మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, యువత ర్యాలీలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్, రణదీప్, ప్రసాద్ నాయుడు, ప్రవీణ్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు దీపక్ చౌదరి, హరిబాబు, శ్రావణ్ బత్తుల, కాలనీ వాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజానికి బలమైన సందేశం ఈ అవగాహన ర్యాలీ ద్వారా యువతకు మత్తుపదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడంతో పాటు, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. యువత, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక సంస్థలు సమిష్టిగా కృషి చేసినప్పుడే మత్తుపదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు.

## వాంబే కాలనీలో సొంత నిధులు రూ.2.25 లక్షలతో బోరు వేయించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలకు అనుగుణంగా తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వాంబే కాలనీ, రాజీవ్ గృహకల్పలో మూడు బోర్లు ఎండిపోవడంతో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి బోరు, మోటర్‌కు తన సొంత నిధులు రూ. 2. 25 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేయించారు. ఈ మేరకు ఆదివారం బోరును స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు, ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను తెలుసుకోని తన సొంత ఖర్చుతో బోరు, మోటర్‌ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోలన్ సుభాష్‌రెడ్డి, డి. రమేష్‌ముదిరాజ్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, లక్ష్మిరాజ్,నోముల రాముయాదవ్, రాజేష్‌యాదవ్, యువజన అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, జయమ్మ, లక్ష్మమ్మ, జగన్, నరేష్, శేఖర్, మధుచారి, సరితమహేష్, చిరంజీవి, ప్రవీణ్, ఈశ్వర్ నేత,



ప్రవీణ్‌గౌడ్, కొంపల్లి జగదీష్ నేత, రవీందర్‌యాదవ్, అరుణ, వెంకటమ్మ, శ్యామల, ధనలక్ష్మి, నిరోషా, ఉదయ్, సాయి, సతీష్, పూజ, గోదావరి, జయంతి, శాంతమ్మ, వెంకటయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, రాజు, నరేష్, సాయి, నవీన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో నేతల ముందస్తు నిర్బంధం

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 28: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణం, మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్లకు తరలించారు. బీసీ జేఏసీ నాయకులను మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా, సీపీఎం నాయకులు వి. వెంకటేశ్వర్లు, ఎం. రవినాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, సాతినేని శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నాయకుడు ఎండి. షోయేబ్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీజేపీ నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, బంటు గిరి, మంద శివ, ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డి. సైదానాయక్, రమణనాయక్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని పేర్కొన్నారు.



ఇది రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.అదుపులోకి తీసుకున్న వారిలో బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా కూడా ఉన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.